# మహేశ్వరంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..





**సాహసమ్, మహేశ్వరం/బడంగ్ పేట :**

రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బడంగ్ పేట, మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్లతో పాటు కందుకూరు, మహేశ్వరం, తుక్కుగూడ, సరూర్ నగర్, ఆర్. కే. పురం తదితర ప్రాంతాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. మీర్ పేటలోని టికేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టికేఆర్ విద్యాసంస్థల చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారికి పునరంకితం ఆదర్శం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని వివరించారు.

వార్త

27 Jan 2025 - Page 3



జెండా ఎగురవేసి జాతీయ గీతం ఆలపిస్తున్న మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి

సాక్షి

# రెపరెపలాడిన ముువ్వన్నెల జెండా

మహేశ్వరం నియోజకవర్గంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు త్రివర్ణ పతాకాలను ఎగురవేసి, జాతీయ గీతం పాడుతూ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల సేవలను కొనియాడారు. పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం మిఠాయిలు పంచుకున్నారు.



మీర్‌పేట: టీకేఆర్ కళాశాలలో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తదితరులు

27/01/2025 | Ranga Reddy (Maheswaram) | Page : 11
Source : https://epaper.sakshi.com/